For advertisements
Call @
9985253306
9440662699

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU




అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 126, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శనివారం,21-10-2023
9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# ఏషియన్ గేమ్స్ విజేతలను అభినందించిన సీఎం వైయస్ జగన్

- **క్రీడాకారులకు నగదు పురస్కారం అందజేత**

తాడేపల్లి: అంతర్జాతీయ వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెడుతున్న ఏపీ క్రీడాకారులను సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్రీడలకు మరింతగా ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన ఏపీ క్రీడాకారులు కోనేరు హంపి, బి.అనూష, యర్రాజీ జ్యోతి కలిశారు.

ఇటీవల చైనాలోని హాంగ్జౌ నగరంలో జరిగిన 19 వ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన కోనేరు హంపి, బి.అనూష, యర్రాజీ జ్యోతి, తాము సాధించిన పతకాలను సీఎం వైయస్ జగన్‌కు చూపిన క్రీడాకారులు. స్పోర్ట్స్ పాలసీ ప్రకారం క్రీడాకారులకు ఇచ్చే నగదు పురస్కారాన్ని విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

1. మైనేని సాకేత్ సాయి, విశాఖపట్నం, టెన్నిస్, ఏషియన్ గేమ్స్ సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
2. వెన్నం జ్యోతి సురేఖ, ఎన్టీఆర్ జిల్లా, ఆర్చరీ, ఏషియన్ గేమ్స్‌లో 3 గోల్డ్ మెడల్స్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 90 లక్షలు.
3. కిడాంబి శ్రీకాంత్, గుంటూరు, బాడ్మింటన్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
4. ఆర్. సాత్విక్ సాయిరాజ్, రాజమహేంద్రవరం, బాడ్మింటన్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్, గోల్డ్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 50 లక్షలు.
5. యర్రాజీ జ్యోతి, విశాఖపట్నం, అథ్లెటిక్స్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
6. బొమ్మదేవర ధీరజ్, ఆర్చరీ, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
7. కోనేరు హంపి, ఎన్టీఆర్ జిల్లా, చెస్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
8. బి.అనూష, అనంతపూర్, క్రికెట్, ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 30 లక్షలు.



ఈ నగదు పురస్కారంతో పాటు గతంలో పతకాలు సాధించినందుకు ఇచ్చే ప్రోత్సాహక బకాయిలు మొత్తం కలిపి రూ. 4. 29 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం. ఇటీవల జరిగిన ఏషియన్ గేమ్స్‌లో ఏపీ క్రీడాకారులు మొత్తం 11 పతకాలు (5 గోల్డ్, 6 సిల్వర్) సాధించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా, శాప్ ఎండీ హెచ్.ఎం.ధ్యానచంద్ర, శాప్ అధికారి రామకృష్ణ.




Jagananna Aarogya Suraksha Update | October 19

• Total camps conducted until the end of October 19 - 8,625

• Number of Andhra Pradesh citizens who have attended camps - Over 38.8 Lakh

• Citizens who have been able to consult doctors for free - Over 36.9 Lakh

• Doorstep rapid tests administered to citizens - Over 6.07 Crore

• Citizens whose health screening has been completed - Over 3.59 Crore

• Household covered by ANMs/CHOs - Over 1.38 Crore

rajadhanivartalu.com

## విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలి రూ.1,04,278 కోట్ల ఎగుమతులు నమోదు - శ్రీనివాస్ ముప్పాల, జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్

**విశాఖపట్నం :** విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ (VSEZ), జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల, IRSME VSEZ ఏప్రిల్-సెప్టెంబర్ 2023 కాలంలో రూ.1,04,278 కోట్ల ఎగుమతులను నమోదు చేసి 30% వృద్ధిని నమోదు చేసిందని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

సంబంధిత కాలానికి అంటే, 2022-23కి మునుపటి సంవత్సరం కంటే, సేవల ఎగుమతులు రూ.76,413 కోట్లు కాగా, సరుకుల ఎగుమతులు రూ.28,315 కోట్లు. ఐతే సేవల ఎగుమతులు 34% పెరిగాయని, అదే సమయంలో సరుకుల ఎగుమతులు మునుపటి సంవత్సరంతో పోలిస్తే 21% పెరిగాయని పేర్కొన్నారు.

**ఉపాధి:**

VSEZ రూ.1,04,961 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 30.06.2023 నాటికి 6,61,579 మందికి ఉపాధిని కల్పించటం శుభ పరిణామమని తెలిపారు.

కొత్తగా SEZ యూనిట్ ప్రతిపాదనలు 2వ త్రైమాసికంలో (జూలై-సెప్టెంబర్ 2023) 11 కొత్త SEZ యూనిట్ ప్రతిపాదనలు , రెండు EOU ప్రతిపాదనలు తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యూనిట్ల ఏర్పాటుకు ఆమోదం పొందాయని ఆయన తెలియజేశారు. ఈ యూనిట్ల ద్వారా రూ.167 కోట్ల



పెట్టుబడితో పాటు 4048 మందికి ఉపాధి లభించనుంది.

**ఏపీలో ఐదు కొత్త సెజ్ యూనిట్లు**

ఆంధ్రప్రదేశ్‌లో ఐదు కొత్త SEZ యూనిట్ ప్రతిపాదనలు ఆమోదం పొందాయి - అక్షర మెటల్స్ బంగారు ఆభరణాల తయారీ , డైమండ్స్ పాలిషింగ్ కోసం, Gaia Crew Pvt బయోడిగ్రేడబుల్ కట్లరి వ్యాపారం కోసం, న్యూట్రాస్యూటికల్స్ తయారీకి లీ హెల్త్ డొమైన్, హెవీ మినరల్స్ కోసం M/s.Salgo మినరల్స్, వేర్‌హౌసింగ్ , సహాయక సేవల కోసం M/s.Tanmayee లాజిస్టిక్స్ కొరకు ఏర్పాటు చేయనున్నాయి.

**తెలంగాణ**

తెలంగాణ రాష్ట్రంలో, 6 కొత్త సెజ్ యూనిట్ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది 1). ఫెడెక్స్ ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ సప్లై చైన్ సర్వీసెస్ (ఇండియా) ప్రై.లి. లిమిటెడ్, 2). డి నోవో టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రై.లి. లిమిటెడ్ 3). DigitalOps టెక్నాలజీ pvt. లిమిటెడ్ 4). మిన్‌ఫీ టెక్నాలజీస్ ప్రై.లి. లిమిటెడ్ 5). టెరాఫినా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రై.లి. లిమిటెడ్ 6). ఎంఫాసిస్ లిమిటెడ్

పైన పేర్కొన్న అన్ని యూనిట్లు IT, సేవలు, IT, ఆధారిత సేవలను అందించడం కొరకు ఏర్పడనున్నాయని తెలిపారు.

రెండు IT, ప్రతిపాదనలు Granules Life Sciences Limited Pvt. ఫార్మాస్యూటికల్ ఉత్పత్తుల తయారీకి , Protouch Staffing Pvt బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు పరిమితం చేయబడిందని జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.

రాజధాని వార్తలు

# అవినీతి...

అవినీతిపరులు ఎక్కడ లేరో చూపించు...అనటంలో అతిశయోక్తి కాదు. చాల కొద్దిమంది మాత్రమే అవినీతికి ఆముడ దూరంలో ఉన్నారు. ఈ శాతం చాల పెరుగవలసి ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు లంచం తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్న సంగతి తెలిసిందే. వారు తమకు అనుకూలంగా లేకుండా ఏ ఫైల్‌ను కూడా తరలించరు. ఫార్వార్డింగ్ అథారిటీ ఒక విధమైన ఆర్థిక ప్రయోజనాలను పొందకుండా ఆమోదం కోసం ఫైల్‌ను ఉన్నత స్థాయికి ఫార్వార్డ్ చేయటం లేదు. కొన్ని సందర్భాల్లో వారు పై అధికారులను నిందిస్తారు లేదా కొన్నింటిలో వారు ప్రశ్నార్థకమైన ఫైల్ యొక్క పనిని పూర్తి చేయలేక పోయినందుకు దిగువ సిబ్బందిని నిందిస్తారు. అవినీతి నిరోధక శాఖ నుండి తప్పించుకోవడానికి వారికి చాలా తెలివైన మార్గాలు ఉన్నాయి. 50 వేలకు పైగా జీతాలు పొందుతున్న అధికారులు ఇప్పటికీ ఫైళ్లను రూట్ చేయడానికి ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తున్నారని తెలుసుకోవడం చాలా దురదృష్టకరం.

నేను ఎన్నో శాఖల పేర్లను చెప్పగలను, విజిల్ బ్లోయర్ విధానం అమలులో ఉంది, కాబట్టి ఆ విభాగాలలోని సిబ్బంది ప్రభుత్వానికి తెలియజేయడం ద్వారా అవినీతిని కొంతవరకు నియంత్రించవచ్చు. ఇది ప్రజా ధనాన్ని ఆదా చేస్తుందని, సమాజ హితం కోసం ప్రభుత్వ పనులను వేగవంతం చేస్తుందని ఆశిస్తున్నాను. ఈ అవినీతిపరులు ఆలోచించాలి, ఉచిత డబ్బుకు దూరంగా ఉండాలి, కష్టపడి పనిచేయాలి, అది వారికి ప్రతిఫలాన్ని, గౌరవం ఇస్తుంది. ఈ మానవ జన్మకు అంతకంటే కావాల్సిందేముంది ? ఈ అవినీతి కంపు, లంచాలు , నీకిది నాకది సహాయాలు ప్రభుత్వ శాఖలకే పరిమితం కాదు, చాలా సందర్భాలలో ప్రైవేట్ కంపెనీలు, ప్రైవేట్ విద్యాసంస్థలు, ఉన్నత విద్యా సంస్థలు దీనికి మినహాయింపు కాదు. ఈ ప్రైవేట్ రంగంలో చాలా అవినీతి పద్ధతులు, సరఫరాదారులు, ఈవెంట్ మేనేజర్లు, విక్రయదారులతో కొనుగోలు విభాగాల నుండి ప్రారంభమవుతున్నాయి. మీడియా మేనేజర్లు కూడా కొన్ని మీడియా సంస్థలను ముందస్తుగా అంచనా వేయడం , కొన్ని మీడియా అవుట్‌లెట్‌లను దూరం ఉంచటం, ఫంక్షన్లను నిర్వహించడం, ఫంక్షన్లకు తక్కువ ధరకు సరకులు కొని ఎక్కువ ఖర్చు చూపించి ప్రయోజనం పొందటం, కొన్ని మీడియా సంస్థలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా కమిసన్లను పొందటం చూస్తుంటే జుగుత్సాహకారంగా ఉందనేది అక్షరసత్యం. ఉద్యోగులపై నమ్మకం ఉంచిన ప్రైవేట్ యజమానులకు తెలిసే ఇదంతా జరుగుతుందా ? ఈ అవినీతి పద్ధతులు ఈ ప్రైవేట్ రంగ సంస్థలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తాయి.. అన్నిటికంటే ఎక్కువగా సంస్థల పేరు ప్రతిష్టను దెబ్బతీస్తుంది. తరచూ తనిఖీలు, ధృవీకరణలు, సమర్ధ నిర్వహణ చేసే ఉద్యోగులు ఉంటే ఈ అవినీతి వ్యక్తులను కొంత వరకు తగ్గించవచ్చు. ఈ అవినీతిపరులు జ్ఞానోదయం పొంది, అవినీతి లేని జీవితాన్ని గడపాలని ఆశిస్తున్నాను. ముఖ్యంగా పోస్ట్ కోవిడ్ తరవాత కూడా జ్ఞానోదయం పొందకుంటే ఎలా ?

# చాట్ జీపీటీలో సంపూర్ణ కచ్చితత్వం అసాధ్యం

## చాట్ జీపీటీ ఒక పరిశీలన



ఇప్పుడు ప్రపంచం అంతా చాట్ జీపీటీ (చాట్ జనరేటివ్ ప్రీ-ట్రైన్డ్ ట్రాన్స్ ఫార్మర్)పైనే చర్చ జరుగుతోంది. దీనిపై భిన్నకథనాలు వినిపిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదుగుతోంది. నేడు ఎంతో మంది చాట్ జీపీటీపైనే ఆధారపడుతున్నారు. ఏఐతో ఎన్నో అద్భు తాలు ఆవిష్కృతమవుతున్నాయి. ఈ చాట్ బోట్ మనిషి చేసే చాలా పనులను చేస్తుంది. పలు కంపెనీలు ఏఐతో పనులు చేస్తూ ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇది అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, దీని ఉపయోగం పెరిగేకొద్దీ అదే స్థాయిలో ఉద్యోగాల సంఖ్య తగ్గిపోతుందని అత్యధిక మంది భయం వ్యక్తం చేస్తున్నారు. అయితే, చాట్ జీపీటీ వల్ల ఆశించినంత ప్రయోజనంలేదని, ఈ ఓపెన్ ఏఐను స్థాపించిన సంస్థ (అమెరికన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ రీసెర్చ్ లేబరేటరీ) సంక్షోభంలో ఉందని, అది వచ్చే ఏడాదికి దివాళాతీస్తుందని మరికొందరు అంటున్నారు. ఈ రెండు వాదనలు సరైనవి కావు. ఏఐ వల్ల కొంత ప్రయోజనం ఉన్నమాట నిజమే. అయితే, దాని వల్ల ఉద్యోగాలు భారీ స్థాయిలో కోల్పోయే మాట వాస్తవం కాదు. దీనివల్ల కొన్ని లాభాలు ఉన్నాయి. అలాగే, నష్టాలు కూడా ఉన్నాయి.

చాట్ జీపీటీ అంటే రెండు ముక్కల్లో తెలుసుకుందాం. ఇది గూగుల్ కు ప్రత్యామ్నాయం, దానిని అభివృద్ధి పరిచినట్లుగా భావించవచ్చు. ఉదాహరణకు మనకు ఏదైనా ఒక అంశానికి సంబంధించిన సమాచారం కావాలంటే గూగుల్ లో సెర్చ్ చేస్తే, దానికి సంబంధించి వివిధ వెబ్ సైట్లలో ఉండే సమాచారం చూపుతుంది. వాటిలో నుంచి మనకు కావలసిన సమాచారం తీసుకోవాలి. చాట్ జీపీటీలో అయితే, మనకు కావలసిన అంశానికి సంబంధించిన సమాచారం గుత్తగా ఒకేచోట లభిస్తుంది. ఉదాహరణకు హైదరాబాద్ లేక అమరావతి అని ఎంటర్ చేస్తే, గూగుల్ లో వాటికి సంబంధించిన చాలా రకాల సమాచారం వస్తుంది. చాట్ జీపీటీలో అయితే,హైదరాబాద్ లేక అమరావతి సమాచారం ఒకేచోట లభిస్తుంది. ఆ సౌలభ్యం ఇందులో ఉంది. ఇందులో అపారమైన సమాచారం ఉంటుంది. టెక్స్ట్ రూపంలో ఏ ప్రశ్న అడిగినా టెక్స్ట్ రూపంలో సమాధానం ఇస్తుంది. అయితే, ఇందులో ఈ సమాచారం మ్యాజిక్ ద్వారా ఏమీ రాదు. దానిని ఉద్యోగులే సేకరించి, ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తుంటారు. అయినా, ఆ సమాచారంలో చాలా లోపాలు ఉంటుంటాయి. ఆ లోపాలను ఉద్యోగులే సరిదిద్దాలి. అందువల్ల కొన్నిచోట్ల ఉద్యోగాలు పోతే, మరికొన్నిచోట్ల కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ఇందుకు సంబంధించి పరిశోధనా ఫలితాలను పరిశీలిద్దాం. అకౌంటింగ్ పరీక్షల్లో చాట్ జీపీటీ కంటే విద్యార్థులే మెరుగైన ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల సరాసరి స్కోర్ 76.7 శాతం ఉండగా, చాట్ జీపీటీ స్కోర్ 47.4 శాతం మాత్రమే ఉంది. అమెరికాలో బ్రింగ్‌హ్యామ్ యంగ్ యూనివర్సిటీ(బీవైయూ)తోపాటు మరో 186 ఇతర యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు అకౌంటింగ్ పరీక్షల్లో చాట్‌జీపీటీ ఎలా పని చేస్తుందో విస్తృత స్థాయిలో పరిశీలించారు. వారు తెలుసుకున్న విషయాలను అకౌంటింగ్ ఎడ్యుకేషన్ జర్నల్‌లో ప్రచురించారు. చాట్ జీపీటీ కంటే విద్యార్థులే తెలివైనవారని తేల్చారు. అయితే 11.3 శాతం ప్రశ్నల విషయంలో చాట్ జీపీటీ స్కోర్ మెరుగ్గా ఉందని తేలింది. అకౌంటింగ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఆడిటింగ్‌లో ఫలితాలు మెరుగ్గా ఉన్నాయి. ట్యాక్స్, ఫైనాన్షియల్, మేనేజిరియల్ అసెస్‌మెంట్‌లో ఫలితాలు అధ్వాన్నంగా ఉన్నాయి. మేథమెటికల్ ప్రక్రియల్లో ఇబ్బందులు ఎదురైనట్లు గమనించారు.

చాట్ జీపీటీపై ఓ కేసు విషయంలో ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను పరిశీలిద్దాం. మానవ మేధస్సును చాట్‌జీపీటీ ప్రభావితం చేయలేదని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ప్రతిభా ఎం సింగ్ వ్యాఖ్యానించారు. చాట్‌జీపీటీ ఆధారంగా కోర్టులు తీర్పులు చెప్పలేవన్నారు. తీర్పు ఇవ్వడానికి, వాస్తవాలు తేల్చడానికి చాట్‌జీపీటీని ప్రాతిపదికగా తీసుకోలేమని స్పష్టం చేశారు. ఇలాంటి చాట్‌బోట్‌ల కచ్చితత్వం, వాటిపై ఎంతవరకు ఆధారపడవచ్చునేది ఇంకా ప్రయోగాల దశలోనే ఉందన్నారు. అందువల్ల అవగాహన కోసం మాత్రం దీనిని ఉపయోగించుకోవచ్చని వివరించారు. చాట్ జీపీటీ డేటా ఊహాజనితమని,ఇందులో కచ్చితత్వం లేదని ఆయన అన్నారు.

కాగా, చాట్ జీపీటీ వేదిక ఓపెన్ ఏఐ అతి త్వరలోనే ఆర్థిక సంక్షోభంలోకి జారుకోనుందని అనలిటిక్స్ ఇండియా సర్వే పేర్కొంది. 2024 చివరికి ఆ కంపెనీ దివాలా తీయవచ్చని అనలిటిక్స్ ఇండియా మేగజైన్ తన నివేదికలో వెల్లడించింది. ఈ ఓపెన్ ఏఐ సంస్థను సామ్ ఆల్ట్‌మన్ 2022 నవంబర్ లో స్థాపించారు. జీపీటీ -3.5, జీపీటీ-4 వాడుకొనేందుకు డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ ఆ సంస్థ సరిపడా ఆదాయం సమకూర్చుకోలేకపోతోంది. ఇప్పట్లో బ్రేక్ ఈవెన్ రావడం కష్టమేనని నిపుణులు అంటున్నారు. ఓపెన్ ఏఐని నడిపించేందుకు ప్రతి రోజూ 7 లక్షల డాలర్లు (రూ.5.8 కోట్లు) ఖర్చవుతోందని అంచనా. ఆ స్థాయిలో ఆదాయం మాత్రం రావడంలేదు.మొదట్లో దీనిని అత్యధికమంది ఉపయోగించేవారు. క్రమంగా వారి సంఖ్య తగ్గుతోంది. జూన్‌లో 170 కోట్ల మంది చాట్ జీపీటీని ఉపయోగించుకోగా, జులై నాటికి వారి సంఖ్య 150 కోట్లకు తగ్గింది. అంటే 12 శాతం పడిపోయింది. దాంతో సంస్థ నష్టాల్లో ఉంది. అయితే, 2023 చివరికి 200 మిలియన్ డాలర్ల ఆదాయం వస్తుందని ఓపెన్ ఏఐ అంచనా వేస్తోంది. 2024 నాటికి బిలియన్ డాలర్ కంపెనీగా అవతరిస్తుందని పేర్కొంది. వినియోగదారుల సంఖ్యను పెంచుకునేందుకు ఓపెన్ ఏఐ సంస్థ తాజాగా చాట్ జీపీటీ-4 అప్ డేట్ వెర్షన్ ను తీసుకొచ్చింది. ఇది దాదాపు మనిషిలాగే పనిచేస్తుందని సంస్థ తెలిపింది. ఈ కొత్త వెర్షన్ మరింత సురక్షితంగా ఉంటుందని ఓపెన్ ఏఐ తన బ్లాగ్ లో పేర్కొంది. క్లిష్టమైన ప్రశ్నలు, సమస్యలకు కూడా కచ్చితమైన సమాధానాలు ఇస్తుందని ఓపెన్ ఏఐ తెలిపింది. భవిష్యత్ లో ఇమేజ్ ల రూపంలో ప్రశ్నలు అడిగినా సమాధానాలు చెప్పేలా చాట్ జీపీటీ 4ను రూపొందించారు. ఉదాహరణకు ఒక రిఫ్రిజిరేటర్ (ఫ్రిడ్జ్) లోపలి భాగాన్ని ఫొటో తీసి జీపీటీ-4లో అప్ లోడ్ చేస్తే, అందులో ఉన్న పదార్థాలతో ఏయే వంటలు చేయొచ్చు. ఎన్నిరకాల వంటలు, ఎలా చేయొచ్చో వివరిస్తుంది. ఆ వివరాలన్నిటినీ ఉద్యోగులే అప్ లోడ్ చేస్తారు. అయితే, అన్ని సందర్భాలలో కచ్చితత్వం సాధ్యంకాదు. చివరకు ఉద్యోగులే దాని కచ్చితత్వాన్ని పరిశీలించవలసి ఉంటుంది. అందువల్ల చాట్ జీపీటీ అభివృద్ధి చెందే క్రమంలో కొన్ని ఒడిదుడుకులు వచ్చినప్పటికీ ఆయా సంస్థలు ఉద్యోగాల సంఖ్యను భారీగా తగ్గించే అవకాశాలు చాలా తక్కువ ఉంటాయి.

-శిరందాసు నాగార్జున, సీనియర్ జర్నలిస్ట్

RAJADHANIVARTALU.COM 9440662699

# కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు

- **రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే.. జగన్ కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు**
- **తాము పిలిస్తే వరుణదేవుడు పలుకుతాడన్న సజ్జల.. ప్రస్తుతం వరుణ దేవుడిని పిలిచి వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారు కదా!.**
- **పక్క రాష్ట్రాలతో దోస్తీ.. కేంద్రానికి దాసోహం ఇదే జగన్ నైజం**
- **తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి**

మంగళగిరి: రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే.. జగన్ కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు.

గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ... రైతుల విషయంలో జగన్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షాలపై అక్రమ కేసులలు బనాయించడంలో చూపిస్తున్న శ్రద్ధ రైతుల పట్ల చూపడంలేదు. వ్యవసాయాన్ని అటకెక్కించారు. రైతు వ్యతిరేక విధానాల పట్ల నిరసన తెలుపుతున్న వారిని అక్రమంగా నిర్బంధిస్తున్నారు. రాష్ట్ర అవసరాలను మరిచారు. రైతుల ఖాతాల్లో ఇవ్వని డబ్బులు ఇచ్చినట్లు బటన్లు కొక్కడాలే తప్ప ఇవ్వడం అంటూ లేదు. ఎప్పుడు చూసినా ప్రపంచ బ్యాంకు వద్ద అప్పు కోసం ఆలోచనలే తప్ప రైతు బాగు గురించి ఆలోచించరు. ఎప్పుడు చూసినా ప్రజా ధనాన్ని దోచుకోవడానికి మార్గాన్వేషణలు చేస్తుంటారు.

ఇలా ఈ నాలుగున్నర సంవత్సరాలు కాలక్షేపం చేశారు. రాష్ట్రాన్ని ముంచే పనిలో జగన్ ఉన్నారు. ఈ యేడాది రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదైంది. నష్టపోయిన రైతుల వద్దకు ప్రభుత్వాధికారులు వెళ్లి భరోసా కల్పించిన దాఖలాలు ఏమాత్రం లేవు. రాష్ట్రంలో వరి ధాన్యం పొట్ట దశలో ఉంది. ఇలాంటి సమయంలో వరికి నీరు అవసరం. నీటి కొరతతో వరి ఎండిపోతోంది. తాము పిలిస్తే వరుణదేవుడు పలుకుతాడన్న సజ్జల.. ప్రస్తుతం వరుణ దేవుడిని పిలిచి వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారు కదా!.

గతంలో చంద్రబాబు కరువులో పశువులను కాపాడటానికి క్యాటిల్ క్యాంపులు నిర్వహించారు. నేడు జగన్ కు అవేమీ పట్టవు. పంట నష్టపరిహారం ఇచ్చి మరో పంట వేసుకోవడానికి ప్రభుత్వం ఏమాత్రం సహకరించడంలేదు. పంటలు పండని ప్రాంతాలలో మిరప, పసుపు, అరటి తదితర పంటలు వేసినట్లు దొంగ రికార్డులు సృష్టించి నిధులు కాజేయడమే వారి పని. పంటలు పెట్టుకుని కష్టపడ్డ, నష్టపడ్డ రైతులకు డబ్బులిచ్చిన దాఖలాలు ఎక్కడా లేవు. రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమలో సాగు, తాగు నీటికి ఇబ్బందులు పడే పరిస్థితులొస్తున్నాయి.

**జగన్ చేతకానితనంతో నదీజలాలన్నీ సముద్రం పాలయ్యాయి**

జగన్ చేతకానితనంతో దిగువ ప్రాంతంలో ఉన్న రాష్ట్రంలోని నదుల నీరంతా సముద్రం పాలౌతోంది. చంద్రబాబు హయాంలో నదులు, కుంటలు, వాగులు, వంకలు జలాశయాలు కళకళలాడేవి. నేడు అవి అన్యాక్రాంతమయ్యాయి. రాయలసీమ వాసులకు ముఖ్యమైన ఆధార పంట అయిన వేరుశెనగ సాగు కావడంలేదు. రాష్ట్రంలో పప్పుధాన్యాల పంట ఆశించిన దిశగా లేదు. రాష్ట్రంలో వేరుశెనగ పంట 40 శాతం మాత్రమే పెట్టారు. 18 లక్షల ఎకరాల్లో వేరుశెనగ పంట పెట్టాల్సి ఉండగా ఈ యేడాది ఆరేడు లక్షల ఎకరాల్లో మాత్రమే పంట పెట్టడం జరిగింది. పంట దిగుబడి తగ్గిపోయింది. నేడు ఎకరా పొలంలో పత్తి పంట పెట్టడానికి దాదాపు 40 వేలు పెట్టి పంట ఎండిపోవడంతో రైతులు నష్టపోయారు.

లక్ష రూపాయలు పెట్టి మిరప పంట వేస్తే ఆ పంట కూడా ఎండిపోతోంది. ఆరుతడి పంటలకు కూడా ప్రభుత్వం నీరివ్వడంలేదు. చంద్రబాబు రైతులకు కష్టం వచ్చినప్పుడు ఆదుకునేవారు. ప్రకృతి సహకరించనప్పుడు ప్రభుత్వం ఆదుకోవాలి.

బటన్ నొక్కినా డబ్బులు పడవు

ప్రస్తుతం డబ్బులు రావు, ఆర్బీకేల్లో లిస్టు వేలాడుతుంటుంది కానీ డబ్బులు రావు. డబ్బులు వేసినట్లు జగన్ బటన్ నొక్కుతాడు కానీ డబ్బులు రావు. వైసీపీలో ఎవరు మేనేజ్ చేసుకోగలుగుతారో వారికే డబ్బులొస్తాయి. వర్షాధార పంటలు నష్టపోయిన వివరాలు సేకరించి నష్టపరిహారమివ్వాల్సిన అవసరం చాలా ఉంది.

**రైతులు పంట నష్టపోయి దిగాలుగా ఉన్నారు**

వాణిజ్య పంటలు వేసిన రైతులు నష్టపోయి దిగాలుగా ఉన్నారు. జగన్ తన అసమర్థతను కప్పి పుచ్చుకోవడానికి నానా తంటాలు పడుతుంటాడు తప్ప నష్టపోయినవారి గురించి పట్టించుకోడు. పక్క రాష్ట్రాల్లో వారికి ఉపయోగపడుతుంటాడు. తన సంపాదనను కాపాడుకోవడానికే తిప్పలు పడుతుంటాడు. అవినీతిని దాచిపెట్టుకోవడానికి అష్ట కష్టాలు పడుతుంటాడు. కేసుల నుండి విముక్తి పొందడానికి కేంద్రం కింద మోకరిల్లుతాడు. పక్క రాష్ట్రాలతో దోస్తీ, దాసోహం. వెరసి కృష్ణా ట్రిబ్యునల్ ను తిరిగి పొడిగించి రాష్ట్రానికి నష్టం వాటిల్లేలా చేశాడు. రాష్ట్రానికి ఉన్న కృష్ణా జలాల వాటాని కోల్పోయే పరిస్థితిని రాష్ట్రానికి తీసుకొచ్చారు.

నీటి సౌలభ్యత లేనందున దాదాపు 35 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేకపోయారు. జగన్ రాష్ట్రంలో ఫ్యాక్షన్ సంస్కృతిని పెంచి పోషిస్తున్నాడు. ప్రజానీకం జగన్ నైజాన్ని అంగీకరించే పరిస్థితుల్లో లేరు. తిప్పి కొడతారు. ఇప్పటికైనా జగన్ తన ఉన్మాద చర్యలు మానుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతోనే చంద్రబాబునాయుడు జైల్లో ఉన్నారు. ఇప్పటికైనా జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను పక్కన పెట్టాలి. ఈ నెల 25 లోపు రైతుల డిమాండ్లు పరిష్కరించకపోతే ఆ తర్వాత ఉద్యమం ఉధృతం చేస్తామని తెలుగు రైతు విభాగం నుండి హెచ్చరిస్తున్నామని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




| కాపుల సంక్షేమానికి మనందరి జగనన్న ప్రభుత్వం ఈ 52 నెలల పాలనలో.. పథకం పేరు | లబ్ధిదారులు | లబ్ధి (రూ. కోట్లలో) | కాపు కులాలకు గత ప్రభుత్వ 5 ఏళ్ల పాలనలో.. |
|---|---|---|---|
| **DBT (Direct Benefit Transfer)** | | | |
| వైఎస్సార్ ఆసరా | 7,16,734 | 2,083 | మాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టడంతో మహిళా సంఘాల నిర్వీర్యం.. |
| జగనన్న అమ్మ ఒడి | 4,04,583 | 2,248 | లేదు |
| జగనన్న చేదోడు | 18,019 | 52 | లేదు |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 4,33,909 | 655 | అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. అయినవారికే పరిహారం.. |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 2,11,178 | 191 | ఆలస్యంగా ఏళ్ళ తరబడి పెండింగ్‌తో.. అదీ కొందరికే సాయం.. |
| జగనన్న తోడు (వడ్డీ) | 1,79,686 | 7 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు.. రుణాలే లేవు, ఇక వడ్డీ చెల్లింపుల ఊసే లేదు.. |
| జగనన్న వసతి దీవెన | 2,08,064 | 387 | ఇచ్చినవే అరకొర ఫీజులు.. అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. |
| జగనన్న విద్యా దీవెన | 2,29,030 | 1,192 | |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,57,844 | 2,029 | లేదు |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,335 | 2 | చాలీచాలని సాయం.. అదీ బకాయిలు పెడుతూ |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 2,577 | 35 | లేదు |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 7,19,845 | 7,734 | కోతలు, కొతలతో పింఛన్లు ఎగ్గొడుతూ.. తమవారికే సాయం.. |
| వైఎస్సార్ రైతు భరోసా | 7,85,700 | 4,383 | లేదు |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 5,52,662 | 105 | ఎప్పుడైనా ఇచ్చే అరకొర సాయం.. |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHGs) | 8,77,589 | 437 | 2016-17కే స్కీముకు స్వస్తి.. అప్పటికి ఇచ్చింది అతి స్వల్పం.. అప్పుల్లో డ్వాక్రా సంఘాలు.. |
| వైఎస్సార్ వాహన మిత్ర | 29,957 | 84 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 28,638 | 45 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 1,33,925 | 465 | అరకొర సాయం.. అదీ ఆసుపత్రులకు బకాయిలు పెడుతూ.. అతి తక్కువ ప్రొసీజర్లకే వర్తింపు |
| వైఎస్సార్ బీమా | 8,151 | 143 | అస్మదీయులకే లబ్ధి |
| జగనన్న విదేశీ విద్యా దీవెన | 51 | 14 | ఇచ్చిందే అరకొర, అదీ కొందరికే.! ఎంపిక ప్రక్రియలో అవినీతి, సిఫార్సులకే పెద్దపీట.. |
| అగ్రిగోల్డ్ | 24,617 | 21 | ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా లక్షలాది మందిని గాలికి వదిలేసిన వైనం.. |
| తెల్ల రేషన్ కార్డుదార్లకు ప్రత్యేక కోవిడ్ సాయం | 2,12,101 | 21 | వర్తించదు |
| DBT మొత్తం | 61,36,195 | 22,333 | |
| **Non - DBT** | | | |
| జగనన్న తోడు (రుణాలు) | 1,79,686 | 361 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు |
| జగనన్న గోరు ముద్ద | 4,02,076 | 376 | నాసిరకం ఆహారం.. ఉడీకీ ఉడకని అన్నం, రుచీపచీ లేని కూరలు.. బకాయిలు |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 1,50,800 | 229 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం |
| జగనన్న విద్యా కానుక | 4,05,450 | 203 | అరకొరగా కొద్దిమందికే.. అదీ బడులు తెరిచిన 6-7 నెలలకు.. |
| వైఎస్సార్ - జగనన్న ఇళ్ల పట్టాలు (ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్ళు) | 2,46,080 ఒక్కో ఇంటి స్థలం విలువ కనీసం రూ.5 లక్షలు | 12,304 | లేదు |
| 8వ తరగతి చదువుతున్న పిల్లలకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీ | 45,105 | 60 | లేదు |
| హౌసింగ్ | 1,35,236 | 3,381 | అతికొద్ది మందికే.. |
| Non - DBT మొత్తం | 15,64,433 | 16,914 | |
| మొత్తం (DBT + Non - DBT) | 77,00,628 | 39,247 | |

# ఆంధ్ర ప్రదేశ్ అగ్రి మిషన్ - లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయా ?

2019 ఎన్నికలలో తిరుగులేని ప్రజామద్దతుతో 151 MLA సీట్లు గెలుసుకొని, రాజకీయ చాణక్యుడు చంద్రబాబు నాయుడుని మట్టికరిపించి జగన్మోహన్ రెడ్డి గద్దెనెక్కిన వైనం. విభజన తరువాత జీడీపీ విషయంలో వ్యవసాయరంగంపై (36% AP, 18% ఇండియా) ఎక్కువ ఆధారపడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, రైతుల అవసరాలు, ఎదురుకొంటున్న సమస్యలు తెలుసుకొని, కొలువుతీరిన రెండు నెలలకే ముఖ్యమంత్రి స్వయంగా అధ్యక్షులుగా, పార్టీ రైతు విభాగం అధ్యక్షులు, స్వయంగా రైతు అయిన నాగి రెడ్డి ని కార్య నిర్వాహక ఉపాధ్యక్షులు గా, ప్రముఖ జర్నలిస్ట్ పాలగుమ్మి సాయినాథ్, RDT మల్లా రెడ్డి, ప్రముఖ rice breeder రాఘవ రెడ్డి తదితరులు మెంబెర్స్‌గా, అగ్రి మిషన్ ఏర్పాటు చేయడంఎంతో హర్షించదగ్గ పరిణామం.

అగ్రి మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్ర వ్యవసాయరంగం, అనుబంధరంగాలు ఎదురుకొంటున్న అనేక సవాళ్ళను,ముఖ్యంగా ఉత్పత్తి, మార్కెటింగ్, ,పంటకు మంచి ధరలు వచ్చే విధంగా, సంబంధిత శాఖలకు పాలసీపరంగా సలహాలు ఇస్తూ పనిచేయించడం. వ్యవసాయాన్ని పరిశ్రమలు, ఇతర రంగాలకు అనుసంధానం చేయటం, విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం, ఎగుమతులు/దిగుమతులు, పంట విస్తీర్ణ ప్రణాళికలు లాంటి విషయాలను వ్యవసాయ, అనుబంధ శాఖల సమన్వయంతో ముందుకు తీసుకొని వెళ్లడం అగ్రి మిషన్ ముఖ్య విధి. ముఖ్యమంత్రిగారికి రైతులపై ఉన్న ప్రేమకు ఇదొక మచ్చుతునక. ముఖ్యమంత్రి సంకల్పం ఎంతవరకు నెరవేరిందో తెలుసుకొనే ప్రయత్నం చేద్దాం.

## ఆంధ్ర ప్రదేశ్ అగ్రి మిషన్ - లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయా ?(పార్ట్ 2)

అగ్రి మిషన్ ఏర్పాటైన కొత్తలో 5-6 మీటింగ్స్ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగి ,కాలక్రమేణా కార్యాచరణ ప్రణాళికలు లేక , కొత్తదనం లోపించి మరుగున పడ్డట్టు ఉన్నాయి. నాకు తెలిసినంత వరకు అగ్రి మిషన్ తమ లక్ష్యాన్ని, కార్యనిర్వహణ ప్రణాళికగా తయారుచేసుకొని ఆచరణలోకి తెచ్చే ప్రయత్నం జరిగిన దాఖలాలు లేవు. అగ్రి మిషన్ ప్రణాళిక గురించి వారి వెబ్ పేజి లో గాని, ఇతరత్రా ముద్రించినట్టు లేదు.

సంబంధిత శాఖలు సిబ్బంది, జీతభత్యాలు, బడ్జెట్ , పాత పద్ధతులతో మునిగి తేలుతూ, కొత్త ఆలోచనలు, ఆచరణ ప్రణాళికలు చేయలేని పరిస్థితినుండి బయటపడాలనే ముఖ్యమంత్రి అగ్రి మిషన్ మార్గం ఎన్నుకోవటం. కారణం ఏదైనా కావచ్చు, అగ్రి మిషన్ తమ ముఖ్య ఉద్దేశం, ముఖ్యమంత్రి ఆశించిన ఫలితాలనుండి దూరంగా జరిగి, పిలవని పేరంటానికి భాజాభజంత్రీలు వాయిస్తూ బాధ్యతను మరచి ఊళ్లు తిరగటం మంచి సంప్రదాయం కాదు

వ్యవసాయరంగానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్న లెక్కలు పదే పదే నెమరువేయటం అగ్రి మిషన్ యొక్క పని కచ్చితంగా కాదు. అట్టి వాటికి సంబంధిత శాఖ మంత్రి, సమాచార శాఖ ఉన్నాయి. నేను రెండు , మూడు సార్లు అగ్రి మిషన్ వాళ్లతో మాట్లాడినప్పుడు కూడా ,మా పాత్ర సలహాలు , సూచనలు చేయడంవరకే, కార్యాచరణకు సంబంధిత శాఖలు ఉన్నాయి అని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేసింది. బహుశా అందుకేనేమో ఉద్దండులైన సభ్యులుకూడా విషయం గ్రహించి మెల్లగా అగ్రి మిషన్ ప్రస్తుత కార్యాచరణ నుండి తప్పుకొన్నట్టు తెలుస్తుంది . రౌతు గుర్రాన్ని తొట్టివరకు తీసుకువెళ్లగలడు కానీ బలవంతగా నీరు త్రాగించలేడు కదా?

ఆకాశానికి హద్దులు లేవు , అవకాశానికి సరిహద్దులు అన్నట్టు, ముఖ్యమంత్రి మానసపుత్రికగా వెలిసిన అగ్రి మిషన్, కార్యనిర్వహణ నాయకత్వ లోపంతో ముందుకు పోలేని పరిస్థితి. ఇప్పటికైనా మేల్కొని, సమర్థతని వెతికి పట్టుకొని, ఏపీలో ఉన్న వ్యవసాయ, అనుబంధరంగ వనరులకు సానపట్టి, వ్యవసాయం లాభసాటి అని నిరూపించవచ్చు కొన్ని పంటలు తీసుకొని ఎలా లాభసాటి వ్యాపారంగా మార్చవచ్చో తెలుచుకొందాం

## ఆంధ్ర ప్రదేశ్ అగ్రి మిషన్ - లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయా ?(పార్ట్ 3)

ఉదాహరణకి మొక్కజొన్న తీసుకొందాం. మొక్కజొన్న వరి, గోధుమ తరువాత దేశంలో ముఖ్యమైన పంట. ఆంధ్రప్రదేశ్ 2.6 లక్షల హెక్టర్స్ లో 4.14 మిలియన్ MT మొక్కజొన్న పండించి, దేశ ఉత్పత్తిలో 20.9% అంటే శేషభాగంతో అగ్రస్థానంలో నిలవడం శుభపరిణామం. గుంటూరు , కృష్ణ జిల్లాల రబి మొక్కజొన్న దిగుబడి అమెరికా దేశ దిగుబడిని అధిగమించడం మన రాష్ట్రానికి గర్వకారణం.

మొక్కజొన్న ముఖ్యంగా కోళ్ళ పరిశ్రమలో, పశువుల దాణా గాను, ఇథనాల్ తయారీకి ఎక్కువ వాడుతారు. ఆంధ్ర ప్రదేశ్ 249639 లక్షల గుడ్డు ఉత్పత్తితో (20%) దేశంలో అగ్రస్థానంలో ఉంది. అలాగే కోడి మాంసము ఉత్పత్తిలో దేశంలో (11%) నాలుగోవ స్థానంలో ఉంది. మనకున్న అనుకూల పరిస్థితులు ముఖ్యంగా మొక్కజొన్న లభ్యత దృష్టిలో పెట్టుకొంటే మనం ఇతర రాష్ట్రాలకన్నా తక్కువ వ్యయంతో ఉత్పత్తి పెంచి ఇంకా ముందుకు పోవచ్చు. మొక్కజొన్న మీద పూర్తిగా మనమీద ఆధారపడిఉన్న తమిళనాడు చాలా ఏళ్ళు గుడ్డు ఉత్పత్తిలో మొదటి స్థానం , ఇప్పుడు రెండవ స్థానంలో ఉందంటే, మొక్కజొన్న పుష్కలంగా లభ్యత ఉన్న మనం పౌల్ట్రీ రంగంలో ఇంకా ఎంత ముందుకు దూసుకు వెళ్ళవచ్చో ఆలోచించండి.

సహజంగా మనకు మొక్కజొన్న పంట ఎక్కువవల్ల రేట్లు పక్కరాష్ట్రాలతో పోలిస్తే తక్కువ ఉంటాయి. ఇట్టి పరిస్థితులతో రైతులకు రేటు రావాలంటే రవాణా ఖర్చులు తగ్గించుకొని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయాలి. మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడు దేశంలో పౌల్ట్రీ రంగంలో రెండవ స్థానాల్లో ఉన్నా మొక్కజొన్న పంట బాగా తక్కువ . కచ్చితంగా మన రాష్ట్రము నుండి కొనవలచిందే. ఇట్టి పరిస్థితులలో తగినన్ని రైలు వాగెన్స్ ఏర్పాటు చేయడం, జలమార్గాలద్వారా రవాణాకు ఉన్న అవకాశాలు కల్పించటం లాంటి దూరదృష్టి ఆలోచనలు చేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చేవిధంగా పని చేయవలచిన ఆవశ్యకత ఉంది.

మన రాష్ట్రంలో, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో మొక్కజొన్న పంటకు, తద్వారా కోళ్ల పరిశ్రమ విస్తరించడానికి అనేక అవకాశాలున్నాయి. మొక్కజొన్న పంటకు అనువైన పుష్కలంగా నీరు లభ్యతఉన్న భూములు, పరిశ్రమ పెట్టటానికి తక్కువధరలో భూములు, గుడ్డు గిరాకీ ఉన్న ఈశాన్యప్రాంత రాష్ట్రాలు దగ్గరగా ఉండటం, కోళ్ల పరిశ్రమ భారీగా చేపట్టుటకు ఎంతో అనుకూలం.

కొత్తగా ఏర్పడ్డ అగ్రిమిషన్ అందివచ్చిన అవకాశాన్ని కనీసం గుర్తించిన దాఖలాలు లెవ్వు. కరుడుకట్టిన రాష్ట్ర ప్రభుత్వ శాఖలు ఇటువంటి ఆలోచనలు చేయడం, ఆచరణలోకి తీసుకురావడం జరగదు కాబట్టే , ముఖ్యమంత్రిగారు ఏదో సాధిస్తారని అగ్రి మిషన్ ఏర్పాటు చేయటం జరిగింది. అగ్రిమిషన్ కార్యనిర్వాహణ సిబ్బంది ఇలాంటి వినూత్న ఆలోచనలకు దూరంగా జరిగి, మీడియా ముందుకువచ్చి అసందర్భ విషయాలు మాట్లాడటం అగ్రిమిషన్ ప్రజల దృష్టిలో పలసన అయేటట్టు చేసింది. ఇప్పటికైనా అగ్రిమిషన్ వారు కళ్ళు తెరిచి ఇల్లాంటి కార్యక్రమాలు చేపడితే కొంతయినా మంచి జరుగుతుంది.

## ఏపీ - ప్రాథమిక రంగంలో అద్భుత అవకాశాలు- ఇంధన పంటగా మొక్కజొన్న ( పార్ట్ 4)

రాష్ట్ర జీడీపీలో 36% తో ప్రాథమిక రంగానికి అగ్రతాంబూలం. 4.14 మిలియన్ మీ ( దేశంలోని పంటలో 21%) మొక్కజొన్న ఉత్పత్తితో ప్రథమస్థానం. వరిపంట ఉత్పత్తిలోకూడా ముందు వరస.

మొక్కజొన్న , నూకలు, చెడిపోయిన ధాన్యం ముడిసరుకుగా ఇథనాల్ ఉత్పత్తి, ఇథనాల్ డీజిల్, పెట్రోలులో కలపటం , తద్వారా ముడిసమురు దిగుమతులు తగ్గించుకోవడం మన దేశానికి ఎంతో అవసరం. 20% ఇథనాల్ కలపటం లక్ష్యంగా పెట్టుకొనగా, ఇప్పటికి 10% వరకు వచ్చిన పరిస్థితి. ఈ లక్ష్యం చేరుకోవాలంటే ప్రస్తుత ఇథనాల్ ఉత్పత్తి 700 కోట్ల లీటర్స్ నుండి 1500 కోట్ల లీటర్స్ కు పెంచుకోవలసి ఉంది. కేంద్ర ప్రభుత్వం తక్కువ వడ్డీ, దీర్ఘకాలిక రుణాలు, FCI నుండి బియ్యం, ఇథనాల్ కి గిట్టుబాటు ధర లాంటి ఆకర్షణీయ పథకాలతో ప్రోత్సహిస్తున్న సందర్భం. బియ్యం, మొక్కజొన్న ఉత్పత్తిలో దేశంలోనే ముందున్న ఆంధ్రప్రదేశ్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉంది.

దేశంలో ప్రస్తుతం 123 డిస్టలరీస్ 328 కోట్ల లీటర్స్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిఉండగా ఆంధ్రప్రదేశ్ 15 యూనిట్స్, 38.8 కోట్ల లీటర్స్ సామర్థ్యంతో నాలుగవ స్థానంలో ఉంది. మనకన్నా ముందు పంజాబ్ (18/76.8), హర్యానా (15/49.1 ), మహారాష్ట్ర (28/42.7) ఉన్నాయి. చెరుకు పరిశ్రమ ఆధారిత ఇథనాల్ కలుపుకొంటే మన ఉత్పత్తి చాలా తక్కువ.

ఇంతకముందు మొక్కజొన్న పంటతో పౌల్ట్రీ రంగం అభివృద్ధికి ఏపీలో ఎంత అవకాశం ఉందొ చర్చించుకొన్నాము. మొక్కజొన్నని ఇందనపంటగా గుర్తించి కొత్త డిస్టలరీస్ కు అవకాశాలు కలిపిస్తే, రైతులకి గిట్టుపాటు ధరతోపాటు రాష్ట్రములో పరిశ్రమల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. ప్రస్తుతం మనకున్న పంటతో ఇథనాల్ ఉత్పత్తి 3 రేట్లుపైన పెంచవచ్చు. రాష్ట్రంలో మూతబడ్డ సహకార చెక్కెర మిల్లులు, శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, కృష్ణా జిల్లాలలో అపార అవకాశాలు ఉన్నాయి. మనకున్న 4 డెల్టా ప్రాంతాల్లో పుష్కలంగా ఉన్న వనరులతో ఇందనపంట ఇంకా పెంచుకొని రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ఎంతో ముందుకు నడిపించవచ్చు.

అగ్రికల్చర్, ఎక్సయిజ్ , పరిశ్రమలశాఖలు సమన్వయంతో పనిచేసి ప్రాథమికరంగంలో రాష్ట్రంలో ఉన్న అపార వనరులను పరిశ్రమలలో ముడిసరుకుగా వాడుకొని గణనీయమైన సంపద సృష్టించి జీడీపీలో పరిశ్రమల వాటా ప్రాథమిక రంగంతో పాటు పెంచవచ్చు. దీనికి బలమైన సంకల్పం కావాలి

## ఏపీ - ప్రాథమిక రంగంలో అద్భుత అవకాశాలు- ఆయిల్ పామ్ ( పార్ట్ 5)

2.95 లక్షల మీ క్రూడ్ పామ్ ఆయిల్ (దేశంలో 90%) ఉత్పత్తితో ఏపీది అగ్రస్థానం. 0.48 లక్షల MT క్రూడ్ పామ్ ఆయిల్ ఉత్పత్తితో , ఏపీని అందుకోనంత దూరంతో తెలంగాణది రెండవ స్థానం. ఇండియా దిగుమతులలో ముడిసమురు తరువాత స్థానం వంటనూనెలు. ప్రస్తుత వంటనూనెల దిగుమతి 14 మిలియన్ MT , అందులో 8.5 మిలియన్ మీ తో పామ్ ఆయిల్ అగ్రస్థానం. 19 బిలియన్ డాలర్స్ విదేశీ మారక ద్రవ్య ఖర్చుతో, దేశం అవసరంలో 53 శాతంపైన వంట నూనెలు దిగుమతి చేసికొంటున్న సందర్భం.

GOI వంటనూనెల దిగుమతులు తగ్గించవలసిన ఆవశ్యకతను గుర్తించి, నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ (NMEO), నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్(NFSM) ద్వారా 27. 99 లక్షల హెక్టర్లు ఆయిల్ పామ్ పండించడానికి అనువైన భూములు , అందులో 9 లక్షల హెక్టర్లు ఈశాన్య రాష్ట్రాల్లో గుర్తించడం, 60:40 నిష్పత్తితో, అదే ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక హోదా రాష్ట్రాలు అయితే 90:10 నిష్పత్తితో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుపెట్టి ఆయిల్ పామ్ విస్తీర్ణత, పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ సదుపాయాలు, బిందు సేద్యం ద్వారా నీటి వినియోగం నియంత్రించడం లాంటి అనేక అవకాశాలు కల్పించపడ్డాయ్.

ఏపీకి కనుచూపు దూరంలో కూడా లేని తెలంగాణ, ఆయిల్ పామ్ మిషన్ స్థాపించి, రాబోయే 5-6 ఏళ్లలో 2 మిల్లియన్ ఎకరాలు ఆయిల్ పామ్ సాగు దిశగా అడుగులు వేస్తున్న సందర్భం. ఇన్పుట్ సబ్సిడీస్, అధిక రాబడి, సీడ్లింగ్స్ సరఫరా, ఫార్మ్ టు ఫ్యాక్టరీ లింకేజ్స్ ద్వారా రైతులలో నమ్మకం కల్పించి ముందుకెళ్తున్న పరిస్థితి.

తెలంగాణకన్నా ఎక్కువ అనుకూల పరిస్థితులు, అపార అవకాశాలు ఉన్నా ఏపీ ఎందుకు ముందుకు రావడం లేదో అర్థం కావడం లేదు. సాంప్రదాయశాఖలు ఇల్లాంటివి చేయలేవని గుర్తించిన ముఖ్యమంత్రి, అగ్రి మిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. అగ్రి మిషన్ కి ఇల్లాంటి పథకాలు పని చేయడానికి సువర్ణావకాశాలు.

ముడిసమురు, వంటనూనెల దిగుమతి తగ్గించడంలో ఆంధ్ర ప్రదేశ్ అగ్రతాబులం తీసుకోవడానికి, పంట విస్తీర్ణతలో సమతుల్యత పాటించడం ద్వారా అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభించేటట్టు చేయడానికో మంచి అవకాశం.

## ఆంధ్ర ప్రదేశ్-ప్రాథమిక రంగంలో అద్భుత అవకాశాలు- కొబ్బరి పంట (పార్ట్ 6)

దేశంలో కొబ్బరి పంటలో శేషభాగం అంటే సుమారు 93 శాతం, దక్షిణ భారత దేశంలోనే పండుతుంది. 5 లక్షల హెక్టర్లతో కర్ణాటక మొదటి స్థానం, 4.65 లక్షల హెక్టర్లతో తమిళనాడు, 4.03 లక్షల హెక్టర్లతో కేరళ , రెండు మూడు స్థానాలలో ఉన్నాయి. ఏపీలో ప్రస్తుత విస్తీర్ణం 105.8 లక్షల హెక్టర్లు. కొబ్బరి బోర్డు వారి లెక్కల ప్రకారం ఏపీలో కొబ్బరి విస్తరణం 5.75 హెక్టర్లకు పెంచి దేశంలో మొదటి రెండు స్థానాల్లో నిలబెట్టే అవకాశం. తక్కిన దక్షణ భారతదేశంలో పంట విస్తీర్ణ అవకాశాలు లేవు.

కేంద్ర ప్రభుత్వం, కొబ్బరి పంట విస్తీర్ణత కొరకు ముఖ్యంగా నర్సరీ, మొక్కల పెంపకం, సంబంధిత పరిశ్రమల ఏర్పాటుకు గ్రాంట్/ లోన్ పథకాలతో ముందుకు వస్తున్న సందర్భం. రాష్ట్రంలోని సంభందిత శాఖలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని రాష్ట్రాన్ని కొబ్బరి సాగులో ముందుకు తీసుకెళ్లాలని కోరుకొందాం.

కొబ్బరి పరిశ్రమలలో కొబ్బరి నూనె ( ఎండు కొబ్బరి నుండి), వర్జిన్ కొబ్బరి నూనె ( పచ్చి కొబ్బరి పాలనుండి), మాట్స్, బెడ్స్, రోప్స్ పాటు యాక్టీవ్టెడ్ కార్బన్ చాలా ముఖ్యమైన మరియు లాభసాటి పరిశ్రమ. యాక్టీవ్టెడ్ కార్బన్, డైమండ్ మైనింగ్ లాంటి పరిశ్రమలలో అతిముఖ్యమైన ముడిపదార్థం. యూరోప్ దేశాలకు ఎగుమతి అవుతుంది.

కారణాలు ఏమైనా మనరాష్ట్రంలో యాక్టీవ్టెడ్ కార్బన్, వర్జిన్ కొబ్బరి నూనె పరిశ్రమలు వచ్చిన దాఖలాలు లేవు. తమిళనాడు, కర్ణాటక మనకన్నా చాలా ముందున్నాయి .

రైతులు ధైర్యంగా కొబ్బరి సాగుచేప్పాలంటే అన్నిటికంటే ముఖ్యమైనది మొక్కలమీద నమ్మకం కుదరటం. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉన్న మొక్కల్లో చాలావరకు నాసిరకం. మార్కెట్టులో ఆంధ్రబోండం అంటే 20 రూపాయలు , కర్ణాటక బొండం 60 రూపాయలు. సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంచి మొక్కలు రైతులకు అందించాలి.

నేను 15 ఎకరాల్లో కొబ్బరి పంట మా లంక పొల్లాలో ఎద్దామని గత రెండేళ్లగా ప్రయత్నం. ఇంతవరకు సరైన విత్తనం దొరకలేదు. ఉద్యాన శాఖనుండి మద్దతు లేదు. అనుభవం వున్న మిత్రుడిని అడిగితే ఫిలిపైన్స్ విత్తనం కనుక సంపాదించగలిగితే ఉత్తమం అని చెప్పారు. దండిగా నీళ్ళు , టెంకాయగా చూస్తే దట్టమైన కొబ్బరి ఈ విత్తన ప్రత్యేకత. కొబ్బరి బోర్డు గాని, ఉద్యాన శాఖలు గాని ఈ దిశగా ఆలోచించిన దాఖలాలు లేవు. ఇప్పటికే మనం తైవాన్, మలేషియా లాంటి దేశాలనుండి అనేక ఫలజాతుల జెర్మ్ ప్లాజం దిగుమతి చేసికొంటున్నాం. రైతులకు ఎంతో లాభసాటి అయ్యిన కొబ్బరి జెర్మ్ ప్లాజం తెచ్చుకొని మంచి జాతి మొక్కలు అందించి రైతులకు ప్రభుత్వాలపై విశ్వాసం పెరిగేటట్టు చూడాలి.

సాంప్రదాయక ప్రభుత్వ శాఖలు ఇట్టి కార్యక్రమాలు చేపట్టే పరిస్థితులు లేవుకాబట్టే గౌరవ ముఖ్యమంత్రి ఎంతో ముందుచూపుతో అగ్రి మిషన్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. అగ్రి మిషన్ ఇల్లాంటి అవకాశాలు అందిపుచ్చుకొని రాష్ట్రాన్ని కొబ్బరిపంటలో అగ్రస్థానంలో నిలిపి, సంబంధిత పరిశ్రమలద్వారా రాష్ట్ర రైతులకు మేలు జరిగేలా చూడాలని కోరుకొందాం.

## ఆంధ్రప్రదేశ్ - ప్రాథమిక రంగంలో అద్భుత అవకాశాలు - అరటి,పసుపు పంటలు(పార్ట్ 7)

అరటి ఉత్పత్తిలో 58.38 లక్షల టన్నులు ( దేశంలో 18%) పంటతో దేశంలో మొదటి స్థానం. రాయలసీమ ప్రాంతంలో పచ్చ అరటి మంచి సైజు, నిల్వ ఉండేగుణంతో టిష్యూ కల్చర్ మొక్కలు అభివృద్ధి చెందిన సందర్భం. ప్రస్తుతం సరుకు అమ్మకానికి ఢిల్లీ వ్యాపారాలు, ఢిల్లీ మార్కెట్ మీద ఆధారపడిన పరిస్థితులు. దళారీ వ్యవస్థ, రేట్లలో భారీ హెచ్చు తగ్గులతో రైతు నష్టపోతున్నది జగమెరిగిన సత్యం. ఎగుమతులకు మంచి అవకాశాలు ఉన్న ఒక్కరో , ఇద్దరో ట్రేడర్స్ తప్పితే రైతు సంఘాలను ప్రోత్సహించి ఎగుమతులు రైతులు చేసే పరిస్థితులు లేవు.

చెక్కరకేళి, కర్పూరం అరటిపళ్ళు ఆంధ్ర ప్రత్యేకం. వీటికి నిల్వ సామర్థ్యం చాల తక్కువ. ఇప్పుడిప్పుడే టిష్యూ కల్చర్ మొక్కలు లభ్యమవుతున్నాయి అని తెలిసింది. నిల్వ సామర్థ్యం పెంచేటట్టు ఉద్యాన యూనివర్సిటీ వారు కృషి చేస్తే రైతులకు మంచి జరుగుతుంది. రాష్ట్ర సంస్థలు, దేశంలోని ఇతరమార్కెట్లతో e-markets ప్లాటుఫారమ్ ద్వారా అనుసంధానం చేస్తే రైతులకు , ఇతర రాష్ట్రాల్లోని వర్తకులకు, కస్టమర్స్ కు మంచి జరుగుతుంది .

పసుపుపంటలో 3.3 లక్షల మీ ఉత్పత్తితో ( 28%) దేశంలో ప్రథమ స్థానం తెలంగాణది. ఏపీది నాల్గవ స్థానమైన, పటిష్టమైన వ్యవస్థకలిగి పరిస్థితులు అనుకూలించినప్పుడు విస్తీర్ణం పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాష్ట్ర సంస్థలు పంట నియంత్రణ, మేలైన పోస్ట్ హార్వెస్ట్ పద్ధతులు, కర్కుమిన్ అధికంగా ఉన్న రకాలు ప్రోక్షహిస్తే రైతులు ప్రస్తుత క్లిష్టపరిస్థితులనుండి బయటపడే అవకాశం ఉంది.

ప్రభుత్వాలు రైతుపండించిన పంట అంతా కొంటాం, మీరాకి తగ్గకుండా కొంటాం లాంటివి చెప్పి కొనలేని పరిస్థితులలో రైతులవిశ్వాసం కోల్పోతున్న పరిస్థితులు. ఆకలితో ఉన్నవాడికి చేప ఇచ్చేబదులు, చేపలు ఎలాపట్టాలి నేర్పితే, సమస్యకు శాశ్వతపరిస్కారం దొరుకుతుంది అని తెలుసుకదా.

గౌరవముఖ్యమంత్రి ఎంతో నమ్మకంతో ఏర్పాటుచేసిన అగ్రి మిషన్, పంటల విస్తీర్ణ ప్రణాళిక, విలువజోడించిన వస్తువుల తయారీ, గోడాన్ల లభ్యత, పంట తనఖా లోన్స్ , e -markets, మంచి విత్తనాలు లాంటివాటిమీద దృష్టిపెట్టి పని చేస్తే రాష్ట్రం మూడు పువ్వులు, ఆరు కాయలుగా అభివృద్ధి చెందుతుంది.

## ఆంధ్రప్రదేశ్-ప్రాథమిక రంగంలో అద్భుత అవకాశాలు - ఫిషింగ్ హర్బోర్స్ ( మత్స్యశాఖ) - పార్ట్ 8

974 ఏఏం తీరప్రాంతం, గుజరాత్ తరువాత రెండవ స్థానం. 555 మత్స్యకార గ్రామాలు, 383 ఫిష్ లాండింగ్ సెంటర్స్, 8.51 లక్షల మత్స్యకారుల జనాభా ఉన్న రాష్ట్రము. దేశంలోని సీ ఫుడ్ ఎగుమతులలో 40% ఏపీ నుండి జరగడం రాష్ట్రానికి గర్వకారణం. సముద్ర వేటనుండి వచ్చే మత్స్య సంపదలో మాత్రం గుజరాత్, కేరళ , తమిళనాడు తర్వాత నాల్గవ స్థానంలో ఉండి, ఎదుగుదలకు ఏంతో అవకాశాలు ఉన్న సందర్భం.

సముద్ర మత్స్యసంపద కొల్లగొట్టంలో నార్వే, చిలి, చైనా , సింగపూర్ లాంటి దేశాలకన్నా మనం చాలా వెనుకబడిఉన్నాం. సముద్రమత్స్యసంపద కొల్లగొట్టటం చైనాలో ఏడాదికి 6 టన్నులు ఉంటె మనదేశంలో 2 టన్నులు మాత్రమే. మన బోట్ల సామర్థ్యం, మత్స్యకారుల నైపుణ్యం, హర్బోర్స్ డిజైన్ లాంటి వాటిలో మనం ఎంతో మార్పులు తీసుకురావలసిన అవసరముంది.

ఏపీలో ప్రస్తుతం 4 ఫిషింగ్ హర్బోర్స్ ఉన్నాయి. అందులో వైజాగ్ , కాకినాడ హర్బోర్స్ ఒక మోస్తరుగా, బందర్, నిజాంపట్నం హర్బోర్స్ నత్త నడకన నడుస్తున్నాయి. ఇక్కడి సమస్యలు తెలుసుకోకుండా, ఈహర్బోర్స్ లో అవకాశాలు మెరుగుపర్చకుండా, వీటిని సరైన మార్గంలో పెట్టకుండా, 9 కొత్త ఫిషింగ్ హర్బోర్స్ 3300 కోట్లరూపాయల ఖర్చుతో చేపట్టటం, ముఖ్యంగా లాభసాటిగా నిర్వహించటం సవాళ్లతో కూడుకున్న నిర్ణయమే. ముఖ్యమంత్రిగారికి మత్స్యకారులపై ఉన్న ప్రేమ ఫలించాలంటే, వారు సృష్టించిన అగ్రి మిషన్ లాంటి వ్యవస్థలు ముందుకువచ్చి సవాళ్ళను అద్భుత అవకాశాలుగా మార్చి ముఖ్యమంత్రిగారికి మంచి పేరు వచ్చేలా చూడాలి.

ఇప్పటికే ముఖ్యంగా ఏపీ నుండి మత్స్యసంపద దిగుమతి చేసుకొంటున్న దేశాలు, మన హర్బోర్స్ సాల్మొనెల్లా, బాక్టీరియా సమస్యలు, శుభ్రత లోపం ఉన్నాయని, వాటిని లోతుగా అధ్యయనం చేయటానికి బృందాలు పంపినట్టు తెలిచింది. నాణ్యత ప్రమాణాలు, ముఖ్యంగా పోస్ట్ హార్వెస్ట్ మానేజ్మెంట్ లోపాలు పరిష్కరించుకుంటే ఇప్పటికే ఇతర దేశాలతో పోలిస్తే తక్కువ ఉన్న రేట్లు ఇంకా తగ్గడం, ఎగుమతి అవకాశాలు పూర్తిగా తగ్గే ప్రమాదం పొంచివుంది.

సింగపూర్ లాంటి దేశాల్లో ఫిషింగ్ హర్బోర్ అంటే ఒక సమీకృత ఫెసిలిటీ అంటే బోట్ బెర్త్, ఫిషెర్మెన్ రెస్టింగ్ రూమ్స్, ఫ్రెష్ వాటర్ ఫెసిలిటీ, ఫిషింగ్ నెట్స్ సెంటర్, ఐస్ మేకింగ్ యూనిట్, ఫిష్ స్టోరేజ్ ఫెసిలిటీ , రవాణా సదుపాయాలు, అంతర్జాతీయ స్థాయి ఫిష్ ఆక్షన్ సెంటర్, అంతర్జాతీయ ఫుడ్ ట్రేడర్స్ కి ఆఫీస్ సదుపాయాలు, ఇవ్వికాక రెస్టురంట్స్ , 5 స్టార్ హొటల్ లాంటి అనేక సదుపాయలతో ఒక మంచి వ్యాపారకేంద్రంలా అభివృద్ధి చేస్తున్న సందర్భం. అందుకే సింగపూర్లో దొరికిన ట్యూనా చేప, అదే సముద్రంలో ఇండియాలో దొరికిన ట్యూనా కన్నా 5 నుండి 10 రేట్లు ఎక్కువ రేటు పలుకుతుంది.

అంతర్జాతీయ స్థాయి ఫిషింగ్ హర్బోర్స్ నిర్మించి ప్రపంచ మర్కెట్స్ తో పోటీపడాలంటే మన స్థానిక పరిస్థితులు అర్థం చేసుకొని మత్స్యకారులు, ట్రేడర్స్ మధ్య లావాదేవీలు, సంబంధాలలో మార్పులు తీసుకురావడం, పటిష్ట మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయటం లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాలి.

కొత్త ఫిషింగ్ హర్బోర్స్ విషయంలో కూడా ఇల్లాంటి ఆలోచనలు ఉన్నట్టు అనిపించడం లేదు. సరైన నిర్ణయాత్మక ఆలోచనలు చేసి ఆచరణలోకి తేకుంటే ఫిషింగ్ హర్బోర్స్ కి ఖర్చు చేస్తున్న 3300 కోట్లు, మత్స్యశాఖ మంత్రి మీడియాకు చెప్పిన హర్బోర్స్ ప్రాంతంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి ఖర్చు పెట్టె 20000 కోట్లు బూడిదలో పోసిన పన్నీరే అవ్వుతుంది.

ఇల్లాంటి విప్లవాత్మక నిర్ణయాలు సరైన ఆచరణలోకి తీసుకురావటంకోసం ఏర్పడిన ముఖ్యమంత్రిగారి మానస పుత్రిక అగ్రి మిషన్, దీనిని తమ భుజస్కందాలపై వేసుకొని ముందుకు నడిపిస్తుందని ఆశిద్దాం. చంద్రబాబు గారు జైల్లోనే ఉంటారా, వారి చిట్టాలు విప్పటానికి అనేకమంది రాజకీయ ఉద్దండులు ఉన్నారు, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఏంతో అనుభవం ఉందని నమ్మి, గుర్తించి ముఖ్యమంత్రి గారు ఏంతో నమ్మకంతో అగ్రి మిషన్ వైస్ చైర్మన్ గా భాధ్యతలు అప్పచెప్పిన నాగిరెడ్డి గారు, దయచేసి రాజకీయాలు ప్రజానాయకులకు వదిలి, వ్యవసాయ అనుబంధ రంగ సమస్యలపై దృష్టిపెట్టి ముఖ్యమంత్రి గారికి మంచి పేరు, ప్రతిష్టలు కలిగేలా పని చేస్తారని ఆశిద్దాం.

## ఆంధ్రప్రదేశ్- ప్రాథమిక రంగంలో అద్భుత అవకాశాలు - పాడి పరిశ్రమ ( పార్ట్ 9)

221 మిలియన్ మీ పాల ఉత్పత్తితో ప్రపంచంలో ఇండియాది అగ్రస్థానం. ఇది సాధించడానికి మూలపురుషుడు కీర్తిశేషులు డాక్టర్ కురియన్, కేరళవాసి, మనదేశ ముద్దుబిడ్డ. వారికి మనదేశప్రజలు సదా రుణపడి ఉంటారు.

పాలఉత్పత్తిలో రాజస్థాన్ 33.27mmt, యూపీ ( 33.01 mmt), ఎంపీ (19 mmt), గుజరాత్ ( 16.7 mmt) తరువాత 15.4 mmt ఉత్పత్తితో ఏపీది 5వ స్థానం. వైశాల్యాన్ని పరిగణలోకి తీసుకొంటే ఇక్కడా మనది అగ్రతాంబులమే.

ఈ గణాంకాల ప్రకారం చూసుకొంటే రోజుకు గుజరాత్ లో 4.6 కోట్ల లీటర్లు, ఏపీలో 4.4 కోట్ల లీటర్లు పాలు ఉత్పత్తి ఉంది. గుజరాత్ లో సహకారరంగ డైరీలు రోజుకి 2.3 కోట్ల లీటర్లు, ప్రైవేట్ డైరీలు 1.2 కోట్లలీటర్లు అంటే సంఘటితరంగంలో రోజుకు 3.5 కోట్ల లీటర్లపాలు ( 76%) సేకరిస్తున్నారన్నమాట.

ఏపీలో అన్ని డైరీల పాలసేకరణ కలిపినా 60 లక్షల లీటర్లు ( 13%) దాటిన దాఖలాలు లెవ్వు. మిగిలిన 3.8 కోట్ల లీటర్ల పాలు ఎక్కడికి పోతున్నట్టు? రాష్ట్రరైతాంగం ఇన్నికోట్ల పాలు, పాల పదార్థములు భుజించి బలంగా ఉన్న దాఖలాలు కూడా లెవ్వు. అసంఘటిత రంగంలో ఇన్ని లీటర్ల పాల లభ్యత ఉంటే, మూడు ఏళ్ల క్రితం రాష్ట్రప్రభుత్వ సహకారంతో ఏపీలో కార్యక్రమాలు మొదలుపెట్టి 18-20 జిల్లాలలో విస్తరించిన అమూల్ సంస్థ పాల సేకరణ 1.6 లక్షల లీటర్లు( 3%) మించక పోవడం, అమూల్ , రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, మిల్క్ కమీషనర్ ఆలోచించవలసిన విషయమే.

రాష్ట్రంలో సహకార పాలపరిశ్రమ కుంటుపడింది, ఒకప్పుడు అమూల్ కు గట్టి పోటీ ఇచ్చిన విజయ బ్రాండ్ చతికల పడింది, పాలసేకరణ 25000 లీటర్లకి పడిపోయింది. ఇలాంటి సందర్భంలో మన రాష్ట్రసహకార పాల రంగానికి చేయూత ఇస్తారని, మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పెద్ద మనస్సుతో అమూల్ ని రాష్ట్రానికి ఆహ్వానించడం జరిగింది. ఈ విషయంలో



రాష్ట్రప్రభుత్వానికి, అమూల్ సంస్థకు అనుసంధానకర్తగా వ్యవహరించి, అమూల్ కార్యక్రమాలు ఏపీలో విస్తరించడంలో నా పాత్ర కూడా ఉంది.

అమూల్ ని పిలవటంలో ముఖ్యఉద్దేశం గ్రామీణ స్థాయిలో పూర్తిగా కుంటుపడ్డ మన పాలసేకరణకేంద్రాలు బలోపేతం చేయడం, కృష్ణా , గుంటూరు, విశాఖ డైరీలు తిరిగి సహకారరంగంలోకి తీసుకువచ్చి విజయ బ్రాండ్ బలోపేతం చెయ్యడం. అమూల్ కి దక్షిణ భారతంలో ఏపీ ముఖ్యమైన హబ్ గా ప్రోత్సహించి వారి వృద్ధితో పాటు మన విజయ బ్రాండ్ కూడా పునర్వైభవం పొందేటట్టు చూడటం.

క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నట్టు తెలుస్తుంది. సహకారసంఘాల ఊసే లేదు. పాలసేకరణ ప్రభుత్వ కార్యక్రమంలా జరుగుతుంది. అమూల్ వచ్చింది, పాలరేట్లు పెరిగాయి, ఇప్పుడు కూడా అమూల్ 10-20% పాలరేటు ఎక్కువ ఇస్తుంది అని ప్రచార ఆర్భాటం తప్పితే గట్టిగ ఒక్క జిల్లాలో కూడా పాలసేకరణ రైతుల సంఘటితంగా జరిగిన దాఖలాలు లేవు.

ముఖ్యమంత్రి ఇల్లాంటి ముఖ్యమైన కార్యక్రమాలు, సాంప్రదాయ శాఖలు చేయలేనివి భుజాన మోస్తారనే అగ్రి మిషన్ ఏర్పాటుచేచినది. అగ్రి మిషన్ పెద్దలు కలుగచేసుకొని, పాడి రైతులకు మంచి జరగాలనే ముఖ్యమంత్రి కోరిక నిజం చేస్తారని ఆశిద్దాం.

## ఆంధ్రప్రదేశ్ - ప్రాథమిక రంగంలో అద్భుత అవకాశాలు - ఒంగోలు జాతి పశువులు ( పార్ట్ 10)

ఇప్పటివరకు మనం ఏపీలో వ్యవసాయ, అనుభంద రంగాల్లో ఉన్న అనేక అవకాశాలగురుంచి చర్చించుకొన్నాం. ఏపీకి వీటన్నిటికీ మించిన వరం ఒంగోలు జాతి పశువులు. భారత దేశాన్ని , ముఖ్యంగా ఏపీని పశుసంపదలో ప్రపంచ పటంలో అగ్రస్థానంలో ఈ జాతి నిలిపిందంటే ఆశ్చర్యంగా ఉంది కదూ. ఇది ముమ్మాటికీ నిజం. అయితే సొమ్మొకడిది, సోకొకడిది చందంగా పశుసంపద మనది, దానిని వ్యాపారపరంగా కొల్లగొట్టి లక్షల కోట్లు ఆర్జించినది మాత్రం బ్రెజిల్ దేశం.

బ్రిటిష్ పాలకులు వ్యాపారకోణంలో ఆలోచించి 1868లో కొన్ని ఒంగోలు( అప్పట్లో ఒంగోలు జిల్లా లేదు , బ్రెజిల్లో నెల్లూర్ అని ఇప్పటికి పిలుస్తారు) పశువులు తీసికెళ్ళి ఇతర దేశాలకు అమ్మి లాభాలు ఆర్జించడం జరిగింది. ఈ జాతి తిన్న తిండిని మాంసంలా మార్చుటలో అన్ని జాతులకన్నా ముందుండి బీఫ్ మార్కెట్లో గొప్ప పేరు తెచ్చుకొంది. బ్రెజిల్ పరిస్థితులు ఈ జాతికి అనుకూలంగా ఉంది అక్కడ బాగా అభివృద్ధి చెందింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 1960లో 104 ఒంగోలు పశువులు బ్రెజిల్ కు ఎగుమతి చేయబడ్డాయి. 1000కి లోపు మనదేశం నుండి తీసుకువెల్లిన జెర్మ్ ప్లాసం, ఒక్క బ్రెజిల్ దేశంలోనే 16.7 కోట్ల పశుసంపదగా విస్తరించి, అమెరికా, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లోకూడా గణనీయంగా విస్తరించి బ్రాహ్మిణ్ జాతిగా పిలవబడుతూ, ప్రపంచ బీఫ్ మార్కెట్లో 65% పైన మార్కెట్ షేర్ కల్గివుండటం చాలా గొప్ప విషయం,

బ్రెజిల్ లో కృత్రిమ గర్భధారణ, సెమెన్ సెక్సింగ్, ఎంబ్రయో సెక్సింగ్, పిండమార్పిడి లాంటి సాధనాలతో ఒంగోలు జాతిని అద్భుతంగా అభివృద్ధి చేయడం జరిగింది. అధికారిక ఎగుమతులపై పరిమితులు ఉన్న నేపథ్యంలో మన దేశంనుండి ఫ్రోజెన్ సెమెన్ తస్కరించి ఒంగోలు జాతి అభివృద్ధి చేసుకొన్న సందర్భం.

ప్రపంచపటంలో ప్రముఖంగా లిఖించబడిన మన ఒంగోలు జాతి, వాటి పుట్టింట ఆలన, పాలనా, ఆధరణ, పోషణ కరువయ్యి, కుచించుకుపోయి 2.5 లక్షలలోపుకు చేరుకున్న పరిస్థితి. పశువులలో పాల ఉత్పత్తి పెంచాలి అని, ఒంగోలు అవ్వులకుకూడా ఫారిన్ జాతి సెమెన్ తో కృత్రిమ గర్భధారణ చేసి మన ఒంగోలు జాతిని నాశనం చేసికొన్న సందర్భం. కొన్ని ఏళ్ళ క్రితం జరిగిన తప్పుని గుర్తించి, బ్రీడింగ్ పాలసీ మార్చుకున్న వైనం.

అంతర్జాతీయ గుర్తింపు బ్రెజిల్ లోని ఒంగోలు జాతికి దక్కాలంటే, కొత్త బ్లడ్ లైన్ అవసరం. బ్రెజిల్లోని ఒంగోలు బ్రీడ్ ఇన్బరీడింగ్ సమస్యలతో కొట్టుమిట్టాడుతూ, ఏపీలోని ఫ్రెష్ బ్లడ్ లైన్ కొరకు కాచుకు కూర్చున్న సందర్భం. మధ్యలో కొద్ది కాలం పశుసంపద ఎగుమతులు, దిగుమతులు జరిగినా ప్రస్తుతం నిషేధం ఉంది అని తెలిసింది. ఈ నిషేధంవల్ల ఎక్కువ నష్టపోయేది ఒంగోలు జాతి సంపద ఎగుమతి అవకాశాలున్న ఏపీ మాత్రమే.

మంచి ఒంగోలు అవ్వుని , నాణ్యమైన ఒంగోలు ఎద్దు వీర్యం తో కృత్రిమ గర్భధారణ గావించి, పిండాలను తీసి, వాటిని ఎగుమతి చేసి కొన్ని వందలకోట్ల వ్యాపార అవకాశాలు మెండుగా ఉన్నాయి. దిగుమతి చేసుకొన్న బ్రెజిల్ లాంటి దేశాలు, ఈ పిండాలను, అధిక పాలు ఇచ్చే సంకరజాతి ఆవులలో %తీఖఅంజాశ్రీఖత్% చేసి, పుట్టే దూడలకు మంచి తల్లి పాలు త్రాగే అవకాశం కల్పిస్తారు. ఎప్పుడైతే దూడ నిండుగా తల్లి పాలు త్రాగుతుందో, ఆ దూడ మంచి దృఢంగా బోన్ స్ట్రక్చర్ పెంచుకొని తిన్న మేతను బాడీ వెయిట్ గా సమర్థవంతంగా మార్చుకొని, పెంపకందారులకు మంచి లాభాలు చేకూర్చిపెడుతుంది.

అగ్రి మిషన్ లాంటి సంస్థలు , పశుసంవర్ధక శాఖ అనుసంధానంతో ఇల్లాంటి అవకాశాలు అందిపుచ్చుకొని ఆంధ్రప్రదేశ్ పశుసంపద మార్కెట్లో ప్రపంచ పటంలో ముందుండి మన దేశం గర్వపడేలా పని చేస్తుందని ఆశిద్దాం.

## ఆంధ్ర ప్రదేశ్ - ప్రాథమిక రంగంలో అద్భుత అవకాశాలు -వెదురుతో ఎదురీత ( పార్ట్ 11)

ఇప్పటివరకు మనం ఏపీలో ఉన్న అనేక అవకాశాలపై అవగాహన కల్పించి అగ్రి మిషన్, ఇతర సంస్థలు తక్షణ కర్తవ్యంగా చేపట్టవలచిన ఆవశ్యకత వివరించాం . అనేక అద్భుత అవకాశాలు పక్కనపెట్టి, అగ్రి మిషన్ పెద్దలు వెదురు బొంగుల వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించటం, స్టేట్ బాంబూ మిషన్ ఏర్పర్చటం, వెదురు ఉత్పత్తుల ప్రదర్శన, ప్రతి మీటింగులో, సంధర్భాలు కల్పించుకొని మరీ వెదురు మొక్కలు పంచటం , అటవీ ఉత్పత్తులనుండి వ్యవసాయరంగానికి మార్చటం లాంటివి చేయటం జరిగింది. ఈ మాత్రం శ్రద్ధ మొక్కజొన్న , ఇతర రాష్ట్ర పంటలు, అనుబంధ శాఖలపై పెట్టిఉంటే ఫలితాలు బ్రహ్మాండంగా వచ్చి మన అగ్రి మిషన్ దేశానికే ఆదర్శంగా నిలిచేది.

వెదురు అనేది అడవి మొక్క, మనం ఎంత ప్రోత్సహించిన అడవిలో పెరిగినట్టు పెరగదు. పైగా ఏ పంటతో పోల్చినా రెండు నుండి మూడు రేట్లు నీరు, అధిక వర్షపాతం వెదురు పెరగటానికి అవసరం. నీటికి కటకటలాడుతున్న పరిస్థితులలో మనలాంటి రాష్ట్రాలలో వెదురు పెంపకం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. కోతకు గురవుతున్న భూములు, అటవీప్రాంతంలో పెంచేటట్టు చూడవచ్చు.

మనం ఎంత అనుకొన్న వెదురు ఉత్పత్తుల మార్కెటింగ్ చాలా పరిమితం. బొంగులు, సాంబ్రాణి కడ్డీలకు వాడకం కొన్ని వందల ఎకరాలలో పంట సరిపోతుంది. వెదురు ఫర్నిచర్, హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్కువగా ఈశాన్య రాష్ట్రాలకే పరిమితం. యాక్టీవ్టెడ్ కార్బన్ గా అభివృద్ధి చెందిన దాఖలాలు లేవు . ఇట్టి పరిస్థితులలో వెదురుని ఎక్కువ మొత్తంలో ప్రోత్సహించడం నాకు తెలిసినంతవరకు సమంజసం కాదు. నేను విన్నది, యూట్యూబ్ లో చూసిన దాని ప్రకారం కొందరు పెద్దలు, నాకు తెలిసిన ఇద్దరు ముగ్గరు రైతులు వేసిన భీమా వెరైటీ వెదురు 2 ఏళ్ళు వరుసగా డిసెంబర్ మాసంలో పువ్వు పూచి మొక్కలు చనిపోయినవని తెలిసింది. నేను విన్న దానినిబట్టి తమిళనాడు హొసూరు పట్టణం లో ఉన్న గ్రోమోర్ నర్సరీ , నేషనల్ బాంబూ మిషన్ పెద్దల సహకారంతో 40 రూపాయలకు మొక్క చొప్పున్న నాణ్యత లేని మొక్కలు విక్రయించి రైతులను నిలువెత్తునా ముంచినట్టు తెలిచింది.

పెద్దలు వేశారు, మంత్రులు వేశారు, శాసనసభ్యులు వేశారు , వారు లక్షలు సంపాదించబోతున్నారు అనుకొని చిన్న, సన్నకారు రైతులు వెదురు పంట వేసి నష్టపొయ్యే అవకాశం ఉంది. అగ్రి మిషన్ పెద్దలు , నేషనల్ బాంబూ మిషన్ పెద్దల దృష్టికి గ్రోమోర్ నర్సరీ వల్ల జరిగిన నష్టం వివరించి మోసపోయిన రైతులకు నష్టపరిహారం, ఇకముందు రైతులు నష్టపోకుండా చూడవలచిన అవసరం ఉంది.

ఇప్పటివరకు వెదురును ప్రోత్సహించిన అగ్రి మిషన్ రైతులకు వాస్తవ పరిస్థితులు వివరించి, ఒకవేల వెదురు పండించాలంటే ఏ జాతి మొక్క ఉత్తమం, అవసరానికి తగ్గ వెరైటీ మొక్కలనే రికమండ్ చేయడం చెయ్యాలి. అగ్రి మిషన్ వారు ముమ్మందుగా ఆరంభించిన వెదురు వ్యవసాయ ప్రమోషన్ పూర్తిగా ఆపటం శుభప్రదం కాదు కాబట్టి , తక్కువ మొత్తాదులో పంట, అనుభంద పరిశ్రమలు, మార్కెట్ లింకేజ్స్ చేపట్టడం మంచిది. నాకు తెలిసిన ప్రకారం స్టేట్ బాంబు మిషన్ ఏర్పడి 2 ఏళ్ళు అయినా ఇంతవరకు ఒక్క మీటింగ్ కూడా జరగలేదు. ఇది మంచి సంప్రదాయం కాదు. ఇల్లాంటివి ముఖ్యంగా తప్పుడు సంకేతాలు పంపుతాయి. తక్షణమే అగ్రి మిష వారు ముందుండి బాంబు మిషన్ మీటింగ్ పెట్టించి వెదురు వ్యవసాయ వాస్తవపరిస్థితులు, చేయవలసిన పనులు వివరించి ముందుకు నడిపించాలి.

## ఆంధ్రప్రదేశ్- ప్రాథమిక రంగంలో అద్భుత అవకాశాలు - ముగింపు వాక్యాలు ( పార్ట్ 12) - సమాప్తం

వెదురుతోసహా అనేక పంటలు, ఇతర ప్రాథమికరంగంలో ఉన్న వినూత్న అవకాశాలగురుంచి మాట్లాడుకొన్నాం. సాంప్రదాయ శాఖలు వినూత్న ఆలోచనలు ఆచరణలో పెట్టలేవని ముందే ఊహించుకొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు స్వయంగా వారే అధ్యక్షులుగా, పార్టీ రైతు విభాగం అధ్యక్షులు, స్వయంగా రైతు అయిన నాగి రెడ్డి గారిని కార్యనిర్వాహక అధ్యక్షులుగా అగ్రి మిషన్ ఏర్పాటు చేసి గురుతర భాద్యతలు అప్పచెప్పటం జరిగింది.

నాకు తెలిసినంతవరకు, సంబంధిత శాఖలు ఉద్యోగుల జీతభత్యాలు, సర్వీస్ విషయాలు , బడ్జెట్ సంబంధిత విషయాలు, మంత్రి, సెక్రటరీ సంబంధిత ఎస్టాబ్లిషమెంట్ లాంటి పనుల ఒత్తిడి, కోర్టు వ్యవహారాలు, రాజకీయవత్తిడులు లాంటి వాటితో పీకలోతుకు కూరుకుపోయి, కొత్త ఆలోచనలు, ముందుచూపుతో పనిచేయటం, సాంకేతిక నిపుణతతో అభివృద్ధి చెయ్యటం లాంటి విషయాలపైన దృష్టి పెట్టిన సందర్భాలు అరుదు. అగ్రి మిషన్ లాంటివి ఆరంభిన ముఖ్య ఉద్దేశం కొత్త ఆలోచనలు చేసి సంబంధిత శాఖలను ఉత్తేజపరిచి సవాళ్లు ఎదురుకొనే విధంగా తయారుచేస్తారని మరియు వినూత్న ఆలోచనలు ఆచరణలోకి తీసుకువస్తారని, అగ్రి మిషన్ పైన పేర్కొన్న విషయాలు ముందుకు తీసువెళ్ళటానికి పెద్ద బడ్జెట్ కూడా అవసరం లేదు. అగ్రి మిషన్, ఏపీలో ప్రాథమిక రంగంలో ఉన్న అతిముఖ్యమైన అవకాశాలను గుర్తించిన, ఆచరణ ప్రణాళిక తయారుచేసుకొని, మంచి విషయ జ్ఞానం, పని చేయాలి అనే తపన,ఏదో సాదించాలిఅన్న కసి ఉన్న వారిని సంప్రదాయశాఖలు, ఇతర సంస్థలలో ఎక్కడున్నా వెతికి పట్టుకొని, తెచ్చుకొని మంచి పని వాతావరం కల్పించి, ముఖ్యంగా మంచి నాయకత్వం చూపించి ముందుకు దూసుకుపోవటమే.

పైన పేర్కొన్న అనేక విషయాలు అగ్రి మిషన్ పెద్ద మనస్సుతో స్వీకరించి, లోతుగా చర్చించి ఆచరణలోకి తీసుకువచ్చి మన యువ ముఖ్యమంత్రికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చే విధంగా పని చేస్తారని ఆశిద్దాం.

- బొంతు గురువా రెడ్డి

POST YOUR ADS ON
RAJADHANIVARTALU.COM

**సాగర్ బోర్ వెల్స్**
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్
  మంగళగిరి
  94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
  నీరుకొండ
  0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ
  ఐనవోలు
  0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
  గుంటూరు
  0863-2119726
- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
  డా.యంఎ. రెహమాన్
  విజయవాడ
  0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం
  డాక్టర్ డి.విశ్వనాథ్
  9032990138
- డా. రహీమ్ బాషా
  హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
  మందడం
  87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్
  మంగళగిరి
  7999959999
- రవికాంత్
  ఐటీ కన్సల్టింగ్
  9908188454
- వీడియో షూటింగ్
  హరీష్
  9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
  నవీన్
  6305479394
- గాలిసా రియల్ ఎస్టేట్
  అమరావతి
  7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్
  హైదరాబాద్
  6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్
  నవీన్
  9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
  9394139239
  8143444459
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
  మంగళగిరి
  0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ
  మంగళగిరి
  040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
  తాడేపల్లి
  8004252422
- చైతన్య జి.జి బ్యాంక్
  రాయపూడి
  గుంటూరు జిల్లా
  08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
  0866-2452129
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
  తాడేపల్లి
  0863-2340678
- యూ యస్ ఎ
  స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
  001-2489965595
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
  మంగళగిరి
  9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
  మంగళగిరి
  08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
  మంగళగిరి
  789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
  దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
  08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
  మంగళగిరి
  994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
  7793903754
  digitalexponents.in
- నాని స్వీట్స్
  మంగళగిరి
  8374220220
  9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్
  ఇబ్రహీంపట్నం
  9502727306
- ఇమ్మానుయేల్ చర్చ్
  ఐనవోలు
  9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
  ప్రెసిడెంట్ చి.రమేష్
  మంగళగిరి
  0863-999999
- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
  ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్
  విజయవాడ
  985394613
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
  0891-2763332
- జ్ఞానసందం
  ఐనవోలు చర్చ్
  8790878542
- Centuriaon University
  Rollavaka , AP
  9840015963
- NOVOTEL
  VIJAYAWADA
  0866-6688999
- Crystal Constructions
  GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
  Mangalagiri
  9440662699
- అరవింద స్కూల్
  వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
  మంగళగిరి
  08645-246878
- SPRITS Colleges
  Kadapa
  9848664650
- Sri Venkateswara panbrokers
  Guntur
  0863-2228628
- Bismilla Biryani Point
  Tadepalli
  6300096288
- VIVA School
  Nambur
  0866 668 8999
- K. Satyanarayana Murthy
  Advocate
  High Court of AP
  9849332679
- Adarsha Educational Society
  Visakhapatnam
  0891-287 4605
- Sri Sivanath Ayurvedic Clinic
  Vijayawada
  09440 162256
- Khaleel Bhai Family Restaurent
  Guntur
  855087555
- Hotel Ilapuram
  Vijayawada
  0866-2575251
- IVY Overseas
  Vijayawada
  73375 55680
- AICA Events
  9133133688
- Lemontree Premier
  Vijayawada
  0866-6919999
- Manipal Hospitals
  Vijayawada
  0866-2469700
- Christian Rights Protection Service of India
  Vijayawada
  79897 88645
- REDEFINE HR
  CHENNAI
  9440 63553
- Eurekha Child
  An AID India Initiative
  Chennai
  89398 20480
- Rushad Opticals
  Mangalagiri
  99667 87654
- Madeena Trading Company
  Vijayawada
  9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan